క్లుప్తంగా

ప్రతిభావంతులకు పారితోషకాలు



పారితోషకాలతో విద్యార్థులు

గార: శ్రీకూర్మం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెడ్‌క్రాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని తరగతుల్లో ప్రతిభ కనబరుస్తూ మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన వారికి పూర్వ విద్యార్థులు శుక్రవారం పారితోషకాలు అందజేశారు. గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా 1985–86 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ పారితోషకాలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎం.జి.కృష్ణకుమారి, ఎంకే దేవరాణి, పూర్వ విద్యార్థులు బరాటం తిరుపతిరావు, మంజుభాషిణి, భారతి, తవిటమ్మ, అనూరాధ, నిర్మల పాల్గొన్నారు.

సహాయ కమిషనర్ బదిలీ

శ్రీకాకుళం/శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): నగర పాలక సంస్థ అసిస్టెంట్ (సహాయ) కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణిని బదిలీ చేస్తూ ఉన్నత అధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 93 మంది కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ప్రసన్న వాణిని రాజమహేంద్రవరం నగర పాలక సంస్థకు అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఈమె స్థానంలో ఇంకా ఎవర్నీ నియమించలేదు.

'సంతోషమేనా నాన్న' షార్ట్ ఫిల్మ్ విడుదల

శ్రీకాకుళం కల్చరల్ : మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రముఖ వైద్యుడు లోకనాథం సూర్యలింగం 100వ జయంతి సందర్భంగా 'సంతోషమేనా నాన్న' షార్ట్ ఫిల్మ్ శుక్రవారం విడుదల చేశామని నిర్మాత లోకనాథం రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 15 ఏళ్ల క్రితం చనిపోయిన తండ్రిని ఊహించుకొని అతని కర్తవ్యాన్ని నిర్వర్తించడం అనే అంశంపై చిత్రం నిర్మించినట్లు పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థపై నమ్మకముంది

శ్రీకాకుళం : దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థపై జాతీయ కాంగ్రెస్‌కు నమ్మకముందని కాంగ్రెస్ అనుబంధ విభాగం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ కార్యదర్శి, ఏపీ ఇన్‌చార్జి సుభాష్ ఎక్రా అన్నారు. శుక్రవారం ఇందిరావిజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి అందరూ సమాయత్తం కావాలన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు పి.పరమేశ్వరరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎస్.అన్నాజీరావు, పి.నాగభూషణరావు, ఎ.కృష్ణారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద మల్లిబాబు, యువజన అధ్యక్షుడు రెల్ల సురేష్ పాల్గొన్నారు.

ఏపీసీపీఎస్ఈఏ కార్యవర్గ ఎన్నిక

జి.సిగడాం: స్థానిక మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఏపీసీపీఎస్ ఈఏ కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా సామంతల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చీడి దాలిరాజు, ఆర్థిక కార్యదర్శిగా గొలివి దామోదరరావు, జిల్లా కౌన్సిలర్‌గా మొయ్యి జనార్దనరావు, బూరి అచ్యుత్‌రావు, బెల్లాన చంద్రమౌళీ, బాలి రామారావు, వల్లూరి రమణ, పేకల రమేష్‌లతోపాటు మరో 20 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మక్క సురేష్, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి మొయ్య శ్రీరామ్, బల్లా స్వాతి, రాకోటి శారద, తనూజ, అలుగోలు ఉమ, బలివాడ మహేష్, తవిటిరాజు శివన్నాయుడు పాల్గొన్నారు.

ఆక్రమణలపై కోర్టును ఆశ్రయిస్తాం

జలుమూరు: చిన్నదూగాం పంచాయతీ పరిధి తిలారు జంక్షన్‌లో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆక్రమణలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని గరీబ్ గౌడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. మా ఊరు–మా గుడిలో భాగంగా 2021లో ఆలయాన్ని సంస్థ తరఫున అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖకు వినతిపత్రం అందించామన్నారు. సర్వే నంబర్లు 73, 76లో ఆలయ భూములు ఆక్రమణలకు గురువుతున్నా దేవాదాయశాఖ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆలయానికి సంబంధించిన బంగారం, వెండి ఆభరణాలు, దాతలు ఇచ్చిన విరాళాల వివరాలు ఇంతవరకు అప్పగించలేదన్నారు. వీటిపై న్యాయ పోరాటం చేస్తామని ఆమె తెలిపారు.

లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ

హిరమండలం: మండలంలోని నాలుగు అంగన్‌వాడీ సెక్టార్ల పరిధిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పౌష్టి కాహారం, గుడ్లను ఆయా కేంద్రాల కార్యకర్తలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈశ్వరి, సుధావాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు మంచి పోషకాలు అందుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలపై అవగాహన కల్పించారు.

మువ్వన్నెల రెపరెపలు

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, కార్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాలు ఎగురవేసి గౌరవ వందనం చేశారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. ప్రతిఒక్కరూ గణతంత్ర స్ఫూర్తిని పాటిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రణస్థలం: కోష్ట గ్రామ సచివాలయం వద్ద ఉద్యోగులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీధర్



గార: తహశీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు



ఎచ్చెర్ల క్యాంపస్:ఆర్‌జీయూకేటీ క్యాంపస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్



శ్రీకాకుళం పాతబస్టాండ్: కోర్టులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం క్రైమ్: జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ రాధిక



అరసవల్లి: జెండా ఎగురవేస్తున్న సీఈవో వెంకట్రామన్. చిత్రంలో చైర్‌పర్సన్ విజయ



శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జేసీ ఎం.నవీన్



గార: జిల్లా జైలులో పతాకావిష్కరణ చేస్తున్న సూపరింటెండెంట్ నబీఖాన్



శ్రీకాకుళం: రిమ్స్ ఆసుపత్రిలో గణతంత్ర వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం: రిమ్స్ నర్సింగ్ కళాశాల ఆవరణలో..



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



శ్రీకాకుళం క్రైమ్: కేంద్ర సహకార బ్యాంకులో గణతంత్ర వేడుకల్లో సీఈవో వరప్రసాద్



శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ వర్సిటీలో జెండా ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని



అరసవల్లి: జెండాను ఆవిష్కరించిన ఎండోమెంట్ ఎ.సి. హరిసూర్యప్రకాష్



ఎచ్చెర్ల క్యాంపస్: పాలిటెక్నిక్ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దామోదర్‌రావు



ముద్దాడ బీసీకాలనీ పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం తమ్మినేని నారాయణరావు, నాయకులు



శ్రీకాకుళం: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



జి.సిగడాం: పెంట యూపీ పాఠశాలలో బాలికల విన్యాసాలు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా కళాశాలలో రిపబ్లిక్ డే వేడుకలు



శ్రీకాకుళం న్యూకాలనీ:శ్రీకాకుళం ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జెండా ఆవిష్కరణ



జి.సిగడాం: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ



ఎచ్చెర్ల: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి



ఎచ్చెర్ల క్యాంపస్: నాగార్జునా అగ్రికెంలో రిపబ్లిక్ డే వేడుకలు



ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెం శివానీ కాలేజ్‌లో గణతంత్ర వేడుకలు



శ్రీకాకుళం రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం రూరల్:జెమ్స్ ఆసుపత్రి ఆవరణలో బొల్లినేని మెడిస్కిల్ వద్ద జెండా వందనం



శ్రీకాకుళం న్యూకాలనీ:శ్రీకాకుళంలోని శర్వాణి విద్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు



శ్రీకాకుళం రూరల్: గురజాడ విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జీడీసీ మెన్ కాలేజీలో జాతీయ పతాకావిష్కరణ



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు



శ్రీకాకుళం న్యూకాలనీ: కొయ్యాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణతంత్ర వేడుకలు

పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన



జి.సిగడాం: రోడ్డు పనుల శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జి.సిగడాం మండలం పెంట గ్రామం నుంచి రాజాం మండలం పొగిరి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పున్నాన సోనియా, బత్తుల స్వాతి, విక్రం కోటిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, నాయకులు పున్నాన అక్కలనాయుడు, ఎం.శ్రీనివాసరావు, మక్క పెద్ద అప్పలనాయుడు, మానం సత్యారావు, బత్తుల చంద్రరావు, ముద్దాడ గౌరీ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం వెంకటాపురంలో పీఆర్ఆర్ హై ఇంపాక్ట్ రోడ్డు నిధులు రూ.3.12 కోట్లతో వెంకటాపురం నుంచి అదపాక వరకు తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, కింతలి రమేష్‌బాబు, బొంతు సూర్యనారాయణ, గొర్లె అప్పలనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, మహంతి విజయలక్ష్మి, పీఐయూ డీఈ పి.ధర్మారావు, జేఈ కె.హేమలత, నాయకులు వాళ్లె దాలినాయుడు, వెంకటాపురం సర్పంచ్ ప్రతినిధి బొంతు యల్లం నాయుడు, శంభాన మహాలక్ష్మం నాయుడు పాల్గొన్నారు.

సభ విజయవంతం చేయండి

శ్రీకాకుళం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ జిల్లా భీమిలి మండలంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమావేశం(ఎన్నికల శంఖారావం)కు పార్టీ శ్రేణులు తరలిరావాలని యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. మధ్యాహ్నం ఎచ్చెర్లలో భోజన ఏర్పాట్లు చేస్తున్నామని, అనంతరం అక్కడి నుంచి నేరుగా సభా స్థలానికి బయలుదేరుతున్నట్లు పేర్కొన్నారు.

రణస్థలం: ఎన్నికల శంఖారావం కార్యక్రమానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నామని వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు తెలిపారు. ఈ మేరకు జె.ఆర్.పురం గ్రామ సచివాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బవిరి రమణ, ఎంపీటీసీ పచ్చిగుళ్ల సాయిరాం, మాజీ ఎంపీటీసీ తిరుపతిరాజు, నాయకులు టేకి బ్రహ్మాజీ, పిన్నింటి సత్యంనాయుడు, దన్నాన సీతారాం, మింౢ్రాన రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం రేపు

రణస్థలం: కమ్మసిగడాం 11 కేవీ ఫీడర్ గ్రామాల విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 28న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కొండములగాం, కమ్మసిగడాం, దేవరాపల్లి, వెల్పురాయి, అర్జునవలస తదితర గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఘనంగా సాయిగిరి వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాదుర్లపేట వద్ద సాయిగిరి కొండపై షిరిడీసాయి మందిర వార్షికోత్సవ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం పూజలు, భక్తి సంగీత విభావరి, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

విజేతలకు బహుమతులు



బహుమతులతో విజేతలు

ఎచ్చెర్ల: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి విజేతలకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి శుక్రవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్లాడ హేమమాలినిరెడ్డి, ఎంపీడీఓ రమాదేవి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.